అక్రమ లేఔట్‌లో విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణ పరిధిలోని జగ్గంగారిపేటలోని సర్వేనెంబర్ 8/3లో ఎటువంటి అనుమతులు లేకుండా వేసిన అక్రమ లేఔట్‌లో జరుగుతున్న విక్రయాలపై చర్యలు తీసుకోవాలని వైసిపి కౌన్సిలర్ నేతల హరిబాబు కోరారు. శనివారం మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్యను ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దాపురం, కిర్లంపూడి ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు అనధికారికంగా లేఔట్‌ను వేసి ఇళ్ల స్థలాలుగా విక్రయాలు చేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీకి కేటాయించాల్సిన 15 శాతం రిజర్వ్ స్థలాన్ని సైతం విక్రయించేశారని తెలిపారు. తక్షణమే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజల ప్రయోజనాలను కాపాడాలని ఆయన కోరారు.

50 ఏళ్లకే పెన్షన్ ఏదీ..?

- ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీలకు కూటమి హామీ
- రెండేళ్లవుతున్నా పట్టించుకోని ప్రభుత్వం
- హామీ అమలు కోసం ఎదురు చూపులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు ముందుగానే ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీతో పేదల ఇళ్లలో కొత్త సంవత్సర సందడి నెలకొందని కూటమి ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. తెల్లవారుజాము నుంచే ప్రజాప్రతినిధులు, అధికారులు మొన్న డిసెంబరు 31న ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా అర్హత ఉన్నా తమకు పెన్షన్లు అందడం లేదని అధికారులు, పాలకుల వద్ద అనేకమంది మొర పెట్టుకున్నారు. 50 ఏళ్లు నిండిన వారందరికీ పెన్షన్లు ఇస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా వారి వద్ద పలువురు ప్రస్తావించడం గమనార్హం.

'సూపర్ సిక్స్', 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమాల పేరుతో కూటమి నేతలు ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలను ఇచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూనే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తామంటూ చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా అమలు చేయకుండానే చేసినట్టు ప్రచారం చేసుకుంటున్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ద్వారా అనేక హామీలను గుప్పించినప్పటికీ ఆచరణలో వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దానిలో భాగంగానే ఇచ్చిన హామీలను గాలికొదిలేసారు. ప్రధానంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ వర్గాలకు 50 ఏళ్లు నిండిన వెంటనే పెన్షన్ నెలకు రూ.4 వేలు ఇస్తామని వాగ్దానం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ హామీ అమలు కోసం కనీసంగా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న అన్ని వర్గాల ప్రజలు కూటమి వైపు మొగ్గు చూపారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ అందుకు తగ్గట్టుగా కూటమి పాలకులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారనే విమర్శలు అనివర్గాల నుంచీ వినిపిస్తున్నాయి. కొత్త పెన్షన్ల అంశం ఇటీవల కలెక్టర్ల సమావేశంలో చర్చకు వచ్చింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ 'జిల్లాకు 200 కొత్త పెన్షన్లు ఇవ్వండి. ఎవరికి ఇవ్వాలో మీరే నిర్ణయం తీసుకోండి' అని కలెక్టర్లకు చెప్పారు. అప్పుడు కూడా 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్లు ఇచ్చే అంశంపై బాబు స్పందించలేదు.

ఎదురు చూపులు

కాకినాడ జిల్లాలో 2,71,039 మందికి రూ.116 కోట్ల 88 లక్షల 89 వేలు పెన్షన్లు ప్రతి నెలా అందజేస్తున్నారు. తూర్పు గోదావరిలో 2,34,076 మందికి సుమారు రూ.102 కోట్లు పంపిణీ చేస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2,41,354 మందికి వివిధ కేటగిరీల్లో పెన్షన్ల కింద రూ.100.51 కోట్లు అందిస్తున్నారు. 2011 జనాభా లెక్కలు ప్రకారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు 54 లక్షల మంది జనాభా ఉన్నారు. ఇందులో పురుషులు దాదాపు 26న్నర లక్షల మంది, మహిళలు 27.5 లక్షల మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 51 నుంచి 60 సంవత్సరాల లోపు పురుషులు, మహిళలు కలిపి సుమారు 2.50 లక్షల మందికి పైనే ఉంటారని అంచనా. వీరందరికీ నెలకు రూ.100 కోట్లు ఇవ్వాల్సి ఉంది.

పెన్షన్ ఎప్పుడిస్తారో..

నాకు 55 ఏళ్లు నిండాయి. కూటమి ప్రభుత్వం 50 ఏళ్లు నిండిన వారందరికీ త్వరలోనే పెన్షన్ ఇస్తామని నాడు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. నాటి నుంచీ పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నాను. ఉచిత బస్సు పథకం అమలు తర్వాత ఆటో వ్యాపారం పూర్తిగా పడిపోయింది. ప్రభుత్వం పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలి.

- డేవిడ్, ఆటో డ్రైవర్, సామర్లకోట

పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలి

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. దీనిలో భాగంగానే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలకు 50 ఏళ్లు దాటిన వెంటనే పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీను వెంటనే అమలు చేయాలి. ఏ పనీ చేయలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. పొట్ట నింపుకోవాలంటే కష్టంగా ఉంది.

- పిట్ట రాజు, వ్యవసాయ కూలీ, సామర్లకోట.

హామీ అమలుకు ఎదురు చూస్తున్నా

నాకు 52 సంవత్సరాలు వచ్చాయి. ఎన్నికల సమయంలో చంద్రబాబు 50 సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్షన్లు ఇస్తామని నమ్మించారు. ఆయన మాటలు నమ్మి కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచాము. కానీ మాకు పెన్షన్లు ఇవ్వడం లేదు.

- రాగం నూక రత్నం, గొల్లప్రోలు.

జిల్లా అధికారులతో సమీక్షిస్తున్న డిఆర్ఒ జె.వెంకటరావు, ఇతర అధికారులు

మంత్రి పవన్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 9వ తేదీన పిఠాపురంలో పర్యటించనున్న డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని డిఆర్ఒ జె.వెంకట్రావు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలు, ఉపముఖ్యమంత్రి పర్యటన, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం వేదికగా ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ సంక్రాంతి సంబరాలను సాంస్కృతిక, పర్యాటక శోభ ఉట్టిపడేలా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో 27 కళారూపాలకు చెందిన సుమారు 300 కళాకారులు పాల్గొంటారన్నారు. జడ్‌పి సిఇఒ, పాడా పీడీ సమన్వయ అధికారులుగా నిర్వహించే వేడుకలకు వివిధ శాఖలు కేటాయించిన ఏర్పాట్లను చేపట్టాలని ఆయన తెలిపారు. కార్యక్రమాలు జరిగే మూడు రోజులు శాంతిభద్రతలు, సమూహాలు, వాహనాల నియంత్రణ, వాహన పార్కింగ్ అంశాలను పోలీస్ శాఖ చేపట్టాలని, అత్యవసర వైద్య సేవలతో మెడికల్ క్యాంపులు, ఆంబులెన్స్ లను డిఎంహెచ్ఒ, డిసిహెచ్ఎస్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికలు, తాగునీరు, పారిశుధ్యం అంశాలను పిఠాపురం మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఒలు ఏర్పాటు చేయాలని, కల్చరల్ ఈవెంట్స్ నిర్వహణ కాకినాడ ఆర్‌డిఒ పర్యవేక్షించాలన్నారు. డిసిఎం పవన్ కల్యాణ్ ఈ నెల 9వ తేదీన జిల్లాలో పర్యటించి సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారని, ఉదయం పిఠాపురంలో సభావేదిక వద్ద, మధ్యాహ్నం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలోను వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. అలాగే ఈ నెల 26వ తేదీన కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్‌లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా సాంప్రదాయ పోలీస్ కవాతు, జెండా వందనం, శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన, ఉత్తమ సేవలకు అభినందన, స్టాళ్ల ప్రదర్శన తదితర అంశాలను ఆయా శాఖలు పటిష్టంగా చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్‌పి ఎస్.శ్రీనివాస్, జడ్‌పి సిఇఒ వివివిఎస్.లక్ష్మణరావు, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, ఎస్‌బి డిఎస్‌పి కెవి.సత్యన్నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి - కాకినాడ

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు అన్నారు. అర్బన్ పరిధిలో ఉద్యోగోన్నతి పొందని 10 మంది అంగన్‌వాడీ మినీ వర్కర్స్‌కు ఆర్డర్ కాపీలను శనివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటి వరకూ మినీ అంగన్‌వాడీల్లో పని చేస్తున్న కార్యకర్తకు ఉద్యోగోన్నతి కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ జ్యోతి, దయామని, శ్రీగౌరీ, అరుణశ్రీ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

జిల్లాలో వివిధ పంచాయతీ పని చేస్తున్న కార్మికులకు చెల్లించాల్సిన వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని పంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా నాయకులు మేడిశెట్టి వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం గ్రామాలను శుభ్రంగా ఉంచే పంచాయతీ కార్మికులకు వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. పంచాయతీలో ఆదాయం లేదనే నెపంతో కార్మికుల జీతాలు నిలుపుదల చేయడం దారుణమన్నారు. జీతాలు బకాయిల అంశాన్ని అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం నామమాత్రంగానే ఉంటుందన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్నా వేతనాలు పెరగకపోగా, ఇచ్చే వేతనాల్లో చెల్లింపులు సక్రమంగా సాగడం లేదన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు కార్మికులకు అమలు కావడం లేదన్నారు. గ్రామాల పరిశుభ్రతో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సంక్రాంతి పండుగ సమీస్తుందని, వేతనాలు సక్రమంగా అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. పెద్ద పండుగ నాటికైనా వేతనాలు చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పంచాయతీ కార్మికులంతా ఆందోళనకు దిగుతారని ఆయన హెచ్చరించారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఆదిత్య విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - కాకినాడ

ప్రముఖ కోజెంట్ ఈ-సర్వీసెస్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఆదిత్య విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో క్యాంపెస్ ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు మాట్లాడుతూ విద్య, క్రమశిక్షణ, నాణ్యమైన శిక్షణకు చిరునామాగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నాయన్నారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో బిఎస్‌సి, బి.కాం చదువుచున్న 132 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం సంతోషకంగా ఉందన్నారు. కోజెంట్ ఈ-సర్వీసెస్ సంస్థ హెచ్‌ఆర్ ప్రతినిధి తిరుము రగన్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతనం ప్యాకేజీతోపాటు సంస్థలో వేగంగా ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపల్ సి.సత్యనారాయణ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి విఎస్ఎన్.కుమార్, ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్లు ఎల్.దివాకరరావు, కిషోర్‌కుమార్ అభినందించారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఎంపికైన విద్యార్థులు

సావిత్రీబాయి ఫూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ జెఎన్‌టియుకెలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విసి ప్రొ. సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్, రెక్టార్ ప్రొ.పి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొ. ఆర్.శ్రీనివాసరావు, యుసిఇకె ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు పాల్గొని సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే స్థానిక భానుగుడి ఎండోమెంట్స్ హైస్కూల్‌లో హెచ్‌ఎం ఎండి రబ్బానీ అధ్యక్షతన సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తొలుత సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **జగ్గంపేట** స్థానిక శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల ఆవరణలో విద్యా సంస్థల ఛైర్మన్ బండారు నాగబాబు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుమ్మల శ్వేత, కాలేజ్ ప్రిన్సిపల్ కె.అభి, స్కూల్ ప్రిన్సిపల్ అడపా సాయిదీప్తి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ తోట నాగలక్ష్మి, ఇన్‌ఛార్జ్ కొల్లా శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ దేవరపల్లి చెన్నారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళ సాధికారిత సెల్ కో ఆర్డినేటర్ డి.సత్యాలత, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. **సామర్లకోట** మండలంలోని అచ్చంపేట ఎపిపి ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం వేదాద్రి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. తొలుత సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు రాజేశ్వరి, చంద్రకళ, కనకలక్ష్మి, చక్రవేణిలను సత్కరించారు. అలాగే స్థానిక భక్తి ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరాంకృష్ణ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. **ఏలేశ్వరం** మహిళ సాధికారిక సెల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతిలో ఆమె చిత్రపటానికి కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రయాగమూర్తి ప్రగడ, అధ్యాపకులు ఎస్‌కె మదీనా, శ్రీలక్ష్మి, మేరీ రోసీలేనా, పుష్ప పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్లో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం టి.రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే స్థానిక మహాత్మ గాంధీ మున్సిపల్ పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యాన సావిత్రిబాయి పూలే జయంతి యుటిఎఫ్ శాఖ అధ్యక్షులు సత్యవేణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి జి.వెంకటరావు, మహిళా అధ్యక్షులు ఝాన్సీభాయ్, మహిళా కార్యదర్శి వి.శాంత్‌కుమారి, హెచ్‌ఎం రవళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక నండూరు ప్రసాదరావు భవన్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కె.చిన్న పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు కరణం విశ్వనాథం, ఐద్వా నాయకులు కె.మణి, ప్రజాసంఘాల నాయకులు పి.గోవిందాచారి, బి.అప్పనబాబు, సూర్యనారాయణ, డి.నాగేశ్వరరావు, డేగల సత్యనారాయణ, అప్పారావు పాల్గొన్నారు. **గొల్లప్రోలు** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల, బాలుర హైస్కూల్‌లలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎ.వెంకటరావు, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు సుప్రియ, వడ్డి కాసులు, హెచ్‌ఎం ఎ.రాజలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **కరప** మండలంలోని గురజనాపల్లి హైస్కూల్‌లో హెచ్‌ఎం ఎ.సాయిమోహన్ అధ్యక్షతన, అలాగే స్థానిక రాంకంచి నగర్ కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలోనూ సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వివి.రమణమూర్తి, టి.వేణుగోపాల్, పి.మణిమాణిక్యాంబ, పివిజి.భవాని, కె.లక్ష్మి, సిహెచ్.చంద్రావతి, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియుకెలో సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విసి, ఇతర అధ్యాపకులు

జగ్గంపేటలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్

సామర్లకోటలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దాపురంలో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ టీచర్లు

పిఠాపురంలో నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నేతలు

కార్టూ'నిజం'



గ్రామాల్లో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - గండేపల్లి

గ్రామాల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టినట్లు ఎంపిడిఒ కె. హరికృష్ణ సత్యారెడ్డి అన్నారు. శనివారం గండేపల్లి, తాళ్లూరు గ్రామాల్లో డ్రెయినేజీలో పూడిక తీత, రోడ్లు వెంబడి ఉన్న చెత్తను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 5వ తేదీన గ్రామ సభలు పెట్టి పారిశుధ్య రహిత గ్రామాలుగా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారి ఫణీంద్రకుమార్, నీలాద్రి రావుపేట సర్పంచ్ మల్లంపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లిలో రోడ్లను శుభ్రం చేస్తున్న కార్మికులు

వల్లభునికి రూ.1.78 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.1.78 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,00,620, అన్నదాన విరాళాల ద్వారా రూ.63,611, కేశఖండన ద్వారా రూ.1,720, తులాభారం ద్వారా రూ.350, లడ్డు ప్రసాదం ద్వారా రూ.12,630 వెరసి రూ.1,78,931 ఆదాయం సమకూరిందని ఆయన తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, ధర్మకర్తల మండల ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య, సర్పంచ్ మొగిళ్ళ కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

భోజనాల ప్యాకెట్లను అందజేస్తున్న జిల్లా గవర్నర్ కోటేశ్వరరావు

పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోటి మంది పేదలకు ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఈనెల 11వ తేదీ వరకూ దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు తెలిపారు. శనివారం మండలంలోని సుంకరపాలెం రవి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో హంగర్ సర్వీస్ వీక్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఎపి సింగ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాకినాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామేశ్వరంలో గుర్తించిన పేద రైతులకు ఒక్కొక్కరికి 75 కేజీలు చొప4న ధాన్యం అందిస్తామన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా ఉప గవర్నర్ చిట్నీడి శ్రీనివాసరావు, రెండవ ఉప గవర్నర్ పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారన్నారు. పూర్వపు జిల్లా గవర్నర్ బాదం బాలకృష్ణ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు శ్రీరామరాజు, చిక్కాల మూర్తి, నున్న దత్తు, శ్రీనివాస్ రెడ్డి, చోడే శ్రీనివాస్ సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జానుబాబు కుటుంబానికి అండగా ఉంటాం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల మృతి చెందిన న్యాయవాది బాధ జానుబాబు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ సభ్యులు భరోసా ఇచ్చారు. శనివారం అసోసియేషన్ సభ్యులు జానుబాబు కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు మాట్లాడుతూ అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా జానుబాబు కుటుంబానికి రావలసిన నిధులను వెంటనే మంజూరు చేయిస్తామని, కుమార్తె చదువుకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య, బుగతా శివ, న్యాయవాదులు అవసరాల దేవి, బి.మధుబాబు, పలివేల నాగేంద్రరాజు, ఎ.మల్లేశ్వరరావు, బి.అశోక్, జి.కిషోర్, ప్రసాద్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని ఓదార్చుతున్న న్యాయవాదులు

సెస్ బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని పలు గ్రామాల నుంచి గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్ బకాయిలను విడుదల చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్ఎసి) పాలంకి నాగరాజు కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఎఒ ఎం.సత్యనారాయణమూర్తిని ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామాల నుంచి రూ.32,62,855లు గ్రంథాలయ సంస్థకు సెస్ బకాయిలు చెల్లించాల్సివుందన్నారు. వెంటనే ఆ నిధులను చెల్లించాలని కోరారు.

నేరాలు ఘోరాలు

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఒక వ్యక్తిపై దాడి చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని రంగపు చెరువు వీధికి చెందిన అంబటి సంతోష్, అతని తండ్రి సుందర్‌రావుతో ఘర్షణకు దిగారు. ఈ నేపథ్యంలో అదే ప్రాంతానికి చెందిన సింగులూరి లాజర్ వారిద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు ప్రయత్నించాడు. దీంతో ఆపడానికి ప్రయత్నించగా అతనిపై అంబటి సంతోష్ బీరు బాటిల్తో దాడి చేసి గాయపరిచాడు. గాయపడిన వ్యాక్తిని ఆసుపత్రికి తరలించారు. బాధితుడు లాజర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ వెల్లడించారు.

యువకుని ఢీకొన్న కళాశాల బస్సు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక జెవిఆర్ జంక్షన్ వద్ద శనివారం ఒక ప్రయివేటు కళాశాలకు చెందిన బస్సు ఒక యువకుడిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గుర్తు తెలియని యువకుడు జాతీయ రహదారి నుంచి సర్వీస్ రోడ్డుకు వెళ్తుండగా ఎర్రవరం వైపు వెళ్తున్న ఒక ప్రయివేటు కళాశాల బస్సు ఢీకొట్టింది. దీంతో అతను తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని హైవే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

అంతర్ జిల్లా నేరస్తుడు అరెస్టు

ప్రజాశక్తి - నిడదవోలు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసిన అంతర్ జిల్లా నేరస్తుని అరెస్ట్ చేసినట్లు నిడదవోలు సిఐ పివిజి.తిలక్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ నిందుతుని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి బంగారు, వెండి ఆభరణాలు, నగదు, బైకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతడిపై ఇప్పటికే 30 పాత కేసులు ఉన్నాయని, చెడు అలవాట్లకు బానిస కావడంతో అప్పుల పాలై, కుటుంబ పోషణకు దొంగతనాలకు పాల్పడుతున్నాడన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ వేదికని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. సిఎం నారా చంద్రబాబు ఆదేశాల మేరకు అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం ఎంఎల్ఎ ఆనందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై, తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా ఎంఎల్ఎకు అందజేశారు. అర్జీలలో తక్షణమే పరిష్కరించ దగిన సమస్యలపై సంబంధిత ఆయన అధికారులతో మాట్లాడారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డిసిఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, ఆర్‌డిఎస్ ప్రసాద్, కంకటల రామం, కడలి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి విజయలక్ష్మి, బొర్రా వెంకటేశ్వరరావు, చింతా శంకరమూర్తి, బొర్రా వెంకటేశ్వంరావు, యాళ్ళ సతీష్ , ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథం నిర్వహణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం, అంబాజీపేట, కె.గంగవరం, రాజోలు, మామిడికుదురు, ముమ్మిడివరం, రామచంద్రపురం, రావుల పాలెం మండలంలో ఒక యూనిట్‌గా స్వచ్ఛరథం నిర్వహణకు కోసం దరఖాస్తులను అర్హులైన వ్యక్తులు, సంస్థలు, స్క్రాప్ డీలర్లు, ఆపరేటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారిని డి.శాంత లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. ప్రతి మండలం ఒక యూనిట్ కనుక విడివిడిగా దరఖా స్తులు స్వీకరిస్తామన్నారు. మోడల్-1 దరఖాస్తులను సమర్పించడానికి జనవరి 7న చివరి తేదీగా నిర్ధారించారన్నారు. వివరాలకు కార్యాలయపు ఫోన్ నెం.9247862775 నందు సంప్రదించాలని జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు.

'జగ్గిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి'

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి కాపుల పట్ల వివక్షతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆత్రేయపురం మండలం శ్రీకృష్ణదేవరాయల కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ కాపులను వమానించే విధంగా చిర్ల జగ్గిరెడ్డి వ్యాఖ్యలు, ప్రవర్తన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చిర్ల జగ్గిరెడ్డిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాపులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మద్దూరి సుబ్బారావు, కాయల జగన్నాథం, మెర్ల రాము, తోట రజిని, పెండేం వెంకన్న, ఎపుగంటి సుబ్బారావు, బోడపాటి సుబ్బ రాయుడు, పంచదార నాగరాజు, ఎరు బండ రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో శాంతిభద్రతలపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలో శాంతి భద్రతలపై ఏలూరు రేంజ్ ఐజి జివిజి. అశోక్‌కుమార్ సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి రాహుల్ మీనా సమక్షంలో డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో నెలకొన్న శాంతిభద్రతలు తదితర అంశాలపై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఐజీ అధికారులకు సూచనలు చేశారు. శాంతి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, జిల్లా పోలీస్ యంత్రాంగం సమన్వయంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన వివిధ స్థాయి పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి నమూనా సేకరణపై అవగాహన

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మట్టి నమూనా పరీక్ష విధానాన్నివివరిస్తున్న అధికారులు

మట్టి నమూనా సేకరణ, పరీక్ష విధానాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మూలపేట జడ్‌పి హైస్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామర్లకోట వ్యవసాయ అధికారి పికెవి.లక్ష్మి మాట్లాడారు. పంట దిగుబడి పెరగాలంటే ఖచ్చితంగా భూసార పరీక్షలు చేయించాలన్నారు. తద్వారా సమతుల్య పోషకాల ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఆత్మ బిటిఎం నీలి బాబురావు సేకరించిన మట్టి నమూనా వివరాలను మొబైల్ యాప్‌లో ఆన్‌లైన్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.జోగిరాజు, హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాస రావు, విఎఎలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అపరిచిత వికలాంగునికి ఆశ్రయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

వికలాంగుడిని అనాథ ఆశ్రమంలో అప్పగిస్తున్న ప్రసాద్

మండలంలోని పి.మల్లవరం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు విఆర్ఎన్‌బి.ప్రసాద్ అపరిచితుడైన వికలాంగునికి ఆసరాగా నిలిచారు. శనివారం గ్రామంలో తిరుగుతున్న సుమారు 45 సంవత్సరాల వయస్సు ఉన్న ఒక అపరిచిత వ్యక్తి కన్పించాడు. నీరసించి ఉన్న అతనని గమనించిన డాక్టర్ ప్రసాద్ అతనిని చేరదీసి తన క్లినిక్ వద్ద వైద్య పరీక్షలు చేసి, భోజనం పెట్టి వివరాలు సేకరించారు. తనది పెదపూడి అని, పేరు గుడాల గణేశ్వరరావు అని పక్షవాతంతో బాధపడుతున్నానని, తండ్రి చనిపోవడంతో తల్లికి భారం కాకూడదని ఇంటి నుంచి బయటకు వచ్చేసినట్లు తెలిపారు. దీంతో ప్రసాద్ జనసేన పార్టీ మండల కార్యదర్శి అత్తిలి బాబూరావు, ఎలిపే నాగేశ్వరరావుతో కలిసి కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ వద్దకు తీసుకెళ్లి విషయాన్ని వివరించారు. దీంతో ఎస్ఐ పెదపూడి స్టేషన్ ఎస్ఐకి సమాచారం ఇచ్చి ఆయన వివరాలు తెలుసుకోవాలని కోరారు. అంత వరకూ కోరంగిలోని దుర్గా మల్లేశ్వర అనాథ వృద్ధుల ఆశ్రమంలో ఆశ్రయం కల్పించారు. అతనికి కావాల్సిన దుస్తులు ఇచ్చి మానవత్వం చాటుకున్నారు. ప్రసాద్ చూపిన మానవత్వానికి పలువురు అభినందనలు తెలిపారు.

పదవీ బాధ్యతలు చేపట్టిన మోహన్‌రావు

ప్రజాశక్తి - గండేపల్లి

మోహన్‌రావును అభినందిస్తున్న టిడిపి శ్రేణులు

రాష్ట్ర కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహనరావు ప్రమాణస్వీకారం చేశారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొని పోతుల మోహనరావును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోహనరావు ఎంఎల్ఎ జ్యోతులకు కృతజ్ఞతలు తెలిపారు. కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అంతఃకరణ శుద్ధితో పనిచేసి కమ్మ కులంలోని పేదల చదువులకు, వారి సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. డైరెక్టర్‌గా నియమించిన సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

యానాం వార్తలు

ఎస్‌లను అభినందిస్తున్న ఎస్‌పి వరదరాజన్

పోలీసుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - యానాం

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అంకితాభావంతో పనిచేశారని ఎస్‌పి వరదరాజన్ కొనియాడారు. శనివారం స్థానిక ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు చూపిన చొరవ వల్ల నూతన సంవత్సర వేడుకల్లో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జరుపుకున్నారన్నారు. ప్రజలను ఆయన అభినందించారు. అనంతరం సిఐ సుందరం, ఎస్‌హెచ్ఒ పుణీత్‌రాజ్, ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు,స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ కవల రమణమూర్తి, వైర్‌లెస్ ఎస్ఐ పొలిమేరి సుబ్రహ్మణ్యంలను ఆయన శాలువాలు కప్పి అభినందించారు. అనంతరం ఎస్‌పి వరదరాజన్‌ను ఎస్ఐలు ఘనంగా సత్కరించారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

ప్రజాశక్తి - యానాం

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో యానాంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ములగపాటి ప్రసాద్‌రాజు, దున్నా చక్రవర్తి, చీకట్ల రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక దోబీ స్ట్రీట్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో ఏడు వేల ఓట్లకు పైచిలుకు ఓట్లు కాంగ్రెస్‌కు వచ్చాయని అందరూ కలిసికట్టుగా పని చేసామన్నారు. అదే రీతిలో పార్టీ ఆదేశాల మేరకు కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నూతనంగా వేసిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కమిటీలో సీనియర్ నాయకులను సంప్రదించకుండా కమిటీ వేయడంతో దాన్ని మాత్రమే వ్యతిరేకించామని అన్నారు. వీటిపై ఎంపి వైధిలింగం, మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామిలను సంప్రదించినట్లు తెలిపారు. అధిష్టానం భరోసాతోనే కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతామని స్పష్టం చేశారు. త్వరలో పుదుచ్చేరికి వెళ్లి కాంగ్రెస్ అగ్ర నేతలను కలుస్తామన్నారు. యానాంలో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యమన్నారు.

రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన పూర్ణిత

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో గత నెల 29,30 తేదీల్లో జిహెచ్ఎస్ఎస్, తవలకుప్పం వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రీజెన్సీకి చెందిన 9వ తరగతి విద్యార్థిని దోమ స్వాతి పూర్ణిత సత్తా చాటుకుంది. 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో గోల్డ్ మెడల్స్, 200 మీటర్ల పరుగు, 4 100 మీటర్ల రిలేకు బ్రాంజ్ మెడల్స్ సాధించిందని పాఠశాల హెచ్ఎం టివిఎస్ఎస్వి.ప్రసాదరావు తెలిపారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విశిష్ట ప్రతిభను చాటిన స్వాతి పూర్ణతను రీజెన్సీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం అభినందించింది. స్వాతి పూర్ణిత విద్యాభివృద్ధికి తోడ్పాటుగా ఉచిత విద్యను అందిస్తున్నట్లు ప్రకటించింది.

అధిక ఎరువుల వినియోగం తగదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఎరువులను అధికంగా వినియోగించడం వల్ల భూసారం తగ్గుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి కెవివి.సత్యనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని తాటిపర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పంటలు తెగుళ్ల భారీ పడకుండా ఎరువులు తగ్గించుకుని ప్రకృతి వ్యవసాయంతో వివిధ రకాల కషాయాలతో తెగుళ్ల నివారించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వల్లి రామకృష్ణ, సుత్తిరి సుబ్బారావు, ప్రకృతి వ్యవసాయం ట్రైనర్ గుండ్రపు శివచక్రం రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణా తరగతులను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై ఇస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని డిడిఒ ఎం.శ్యామల సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం డిప్యూటీ ఎంపిడిఒలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఒలు, ఇతర అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు ఎంఒటి లుగా యు.భార్గవ, వి.వెంకటేష్, జ్యోతి, సురేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కెవి.సత్యనారాయణ, డిప్యూటీ ఎంపిడిఒ జివి.శేఖర్‌రెడ్డి, ఎఒ ఎం.సత్యనారాయణమూర్తి, పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఇటీవల కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన గర్భిణి పెసింగి మల్లేశ్వరి కుటుంబానికి ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు శనివారం రూ.5 లక్షల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో గర్భిణి మృతి చెందడం ఎంతో ఆవేదనకు గురిచేసిందన్నారు. ఆమె మృతిపై సిఎం చంద్రబాబు స్పందించి ఆ కుటుంబానికి ఆదుకునేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఇందులోభాగంగానే ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షలను బాధిత కుటుంబానికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.త్రినాథరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

యాత్రికులతో కిక్కిరిసిన వాడపల్లి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం యాత్రికులు వేల సం ఖ్యలో వచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలన్నీ కిక్కిరిశాయి. స్వామివారికి వివిధ పూజల అనంతరం యాత్రికులకు దర్శనాలు కల్పిం చారు. రాత్రి 9 గంటల వరకు యాత్రికులు రద్దీ కొనసా గింది. ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ధర్మకర్త మండలి సభ్యులు, డిసి నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పూర్తిచేసి పర్యవేక్షించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత వాడపల్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

కేశవ స్వామి ఆలయానికి..

ర్యాలి గ్రామంలో శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వార్ల ఆలయానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఇఒ భాగవ తుల వెంకటరమణమూర్తి అన్ని ఏర్పాట్లను చేశారు.

సామర్లకోటలో పాస్ పుస్తకాలను అందజేస్తున్న జెసి అపూర్వభరత్

క్యూఆర్ కోడ్ స్కాన్‌తో రైతుల వివరాలు

ప్రజాశక్తి - సామర్లకోట, తాళ్లరేవు

ప్రభుత్వం జారీ చేసిన పాస్ పుస్తకంలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే పట్టాదారు వివరాలు, భూమి వివరాలను తెలుసుకునే వెసులుబాటు ఉందని జాయింట్ కలెక్టర్ అపూర్వభరత్ అన్నారు. శనివారం మండలంలోని పెద్దబ్రహ్మదేవం గ్రామంలో ఆర్‌డిఒ కె.శ్రీరమణి అధ్యక్షతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు తోటకూర శ్రీనివాస్, ఎంపిటిసి ప్రసాదరావు, విఆర్ఒలు, రైతులు పాల్గొన్నారు. అలాగే తాళ్లరేవు మండలం చొల్లంగి పంచాయతీ కార్యాలయంలో తహశీల్దార్ పి.త్రినాథరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండలంలోని మూడు గ్రామాలకు చెందిన 1853 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొని మాట్లాడారు. పరిపాలనను సులభతరం చేసేందుకు తహశీల్దార్లకు ప్రభుత్వం ప్రత్యేక అధికారాలను కల్పించిందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తహశీల్దార్ నేరుగా పరిష్కరించే అవకాశం వచ్చిందన్నారు. రైతాంగం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధూళిపూడి వెంకటరమణ, కట్టా త్రిమూర్తులు, డిటి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

భిక్షాటనకు స్వస్తి పలకండి

ప్రజాశక్తి - పెద్దాపురం

చట్టాలను గౌరవిస్తూ భిక్షాటనకు స్వస్తి పలకాలని డిఎస్‌పి డి.శ్రీహరిరాజు బిక్షకులకు శనివారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో కొన్ని సంచార జాతులు భిక్షాటనపై ఆధారపడి జీవించే వారన్నారు. ప్రస్తుత సమాజంలో మానవ వనరుల కొరత అధికంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పని చేసేందుకు అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసేందుకు అలవాటు పడాలన్నారు. చిన్న చిన్న సంస్థలు, వ్యవసాయంలో శ్రామికుల కొరత ఉందన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడి జీవించాలని కోరారు. పని కావలసిన భిక్షకులు స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదిస్తే పని కల్పిస్తారన్నారు. చట్టనిబంధనలు ఉల్లంఘించి బహిరంగ ప్రదేశాలలో భిక్షాటన చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్రదర్శన

ప్రజాశక్తి - జగ్గంపేట

డ్రగ్స్ వద్దు బ్రో, సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు అంటూ పోలీసులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. శనివారం స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద పోస్టర్లను గోడలకు, బస్సులకు అతికించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సిఐ విజయశంకర్

చోరీలు, మోసాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

రాబోయే సంక్రాంతిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ పి.విజయశంకర్ సూచించారు. శనివారం ఆయన స్థానిక ఆర్‌టిసి బస్ కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు చోరీలు, మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాలలో చోరీలు, మోసాలు, చైన్ స్నాచింగులు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. పండుగ దినాలలో ఇళ్లకు తాళాలు వేసి ఇతర ఊళ్లకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రయాణ సమయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, నేరం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

భీమేశ్వరునికి ఆరుద్ర జన్మ నక్షత్ర పూజ

ప్రజాశక్తి - సామర్లకోట

భీమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి ఆరుద్ర జన్మ నక్షత్ర పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఇఒ బల్ల నీలకంఠం, దేవస్థానం ఛైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజలు ఉదయం 4.00 గంటల నుంచే ప్రారంభం అయ్యాయి. అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. యాత్రికులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చీమలకొండ వీరభద్రప్రసాద్, తాతపూడి సత్యఅరుణ్‌వంశీ, గొల్తి సత్యనారాయణ, తాతపూడి పవన్‌కుమార్, ఆలోక్ చంద్ర జైన్, కంచర్ల సుష్మ మోహిని, కొండపల్లి సత్యవాణి, మందపల్లి భాను వెంకటపద్మ, బాడితిమాని లక్ష్మి, గోనిపాటి బులమ్మ పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ దినోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాలలోని భవిత కేంద్రంలో శనివారం ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. భవిత సహిత ఉపాధ్యాయుడు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒ విఆర్‌కె.చౌదరి, హైస్కూల్ హెచ్ఎం రమేష్ పాల్గొని మాట్లాడారు. లూయిస్ బ్రెయిలీ రూపొందించిన బ్రెయిలీ లిపి అంధుల జీవితాలలో ఆత్మస్థైర్యం నింపిందన్నారు. విద్యార్థులతో కేక్ కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడ్డం పెద్దకాపు, భవిత ఉపాధ్యాయులు బత్తిన ఆనందరావు, చంద్రమాంపల్లి ఉపాధ్యాయిని ఎం.భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన

మాక్లయింటు అయిన కాకినాడ జిల్లా కరప మండలం పెనుగుదురు గ్రామం డోర్‌నెం.4-269రు కాపురస్తులు వనుం సూరిబాబు గారి భార్య వనుం లోవ మాకు యిచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా

మా క్లయింటు తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పురస్కరించుకుని ఇండిస్ ఇండ్ బ్యాంకు కాకినాడ బ్రాంచినందు రుణము కొరకు దరఖాస్తు చేసుకొనగా అట్టి సమయంలో ఆస్తి తాలూకు దస్తావేజు నెం.1536/2023 సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసు రామచంద్రపురంలో రిజిష్టి అయిన దస్తావేజును పురస్కరించుకుని దరఖాస్తు చేసుకొనగా సదరు రుణము సదరు బ్యాంకు వారు మంజూరు చేసి ప్రోసెస్‌లో వున్నది. గనుక సదరు రుణము మంజూరు చేయుటలో ఎవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు ఆక్షేపణలు వున్నయెడల నాకు 10 రోజులులోగా తెలియపర్చగలరు. గడువు అనంతరము వచ్చిన ఆక్షేపణలు నా క్లయింటును ఎంతమాత్రం బైండు చేయుజాలవు.

షెడ్యూలు

కాకినాడ జిల్లా కరప మండలం తాళ్లరేవు సబుడి పెనుగుదురు గ్రామం తాలూకు 4వ బ్లాకులోని చ.గ.80.03లు స్థలం అందు అసెస్‌మెంటు నెం.1065రు డోరునెం.4-196/1రు గల ఆర్.సి.సి. డాబా యింటికి హద్దులు వివరం. తూర్పు : ఆ 21.00లు దారి మార్గం, పడమర : ఆ 21.00లు షేక్ సుభాన్ సాహెబ్ స్థలం, ఉత్తరం : ఆ 34.06 లు చెరువు గట్టు, దక్షిణం : ఆ 34.00లు సిసి రోడ్డు, సదరు హద్దుల మధ్యస్థమయిన చ.గ.80.03లు స్థలం అందుల ఆర్.సి.సి. రూఫ్ డాబాయిల్లు అందుల సర్వం సహా

S.RAMAKRISHNA
Advocate&Notary
Kakinada
Cell.9848915888

Kakinada
Dt.3-1-2026

CHANGE OF NAME

I, SATYAVATHI BORUSU, W/o. No. 2612089N Hav Syamala Vara Prasada Kolla, R/o. Atlapadu Village & PO, Nidadavole-Teh, East Godavari - Dist., A.P.-534302 have changed my name from Satyavathi Borusu (Existing Name of wife as per official Record) to Kolla Satyavathi (Proposed /Adapted New name of wife) vide affidavit dated. Here after called as Kolla Satyavathi for all purposes.

దస్తావేజు పోయినది

నా క్లయింట్ అయినపర్తి సూర్యచంద్ర, తండ్రి : శ్రీనివాస్, డోర్ నెంబర్ 1-30, వేలివెన్ను,ఉండ్రాజ వరం మండలం, తూర్పుగోదావరి జిల్లా,నా క్లయింట్ తాతయ్య గారు అయిన అయినపర్తి సూర్యారావు క్రియ దస్తావేజు 02/12/1969లో 2008/1969 గల డాక్యుమెంట్ నిడదవోలు సబ్‌రిజిస్టర్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడినది. ఈ ఇల్లు 1984లో అగ్ని ప్రమాదానికి గురికావటం జరిగింది. అందులో ఇంటి దస్తావేజులు కాలిపోయినవి. ఆ దస్తావేజుల కాపీల కోసం 27-06-1994లో నిడదవోలు సబ్ రిజిస్టర్ నందు నకలు తీయడం జరిగింది. నా క్లయింట్ తాతయ్య గారి నుంచి ది 20-03-2021లో 38/2021గల రిజిస్టర్డ్ వీలునామా డాక్యుమెంట్ నా క్లయింట్ తండ్రిగారు అయినా అయినపర్తి శ్రీనివాస్ గారికి ఆస్తి రాయటం జరిగింది.నా క్లయింట్ తండ్రి గారైన అయినపర్తి శ్రీనివాస్ గారు నా క్లయింట్‌కు 23/10/2025 గల తేదిన 7606/2025 గల డాక్యుమెంట్ ను గిఫ్ట్‌డీడ్ రాయటం జరిగింది. నా క్లయింట్ ఇంటి నిర్మాణం కోసం ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ తణుకు నందు లోన్ తీసుకోవటం జరుగుతుంది.నా క్లయింట్ ప్రాపర్టీ మీద ఏవిధమైన అభ్యర్ధన ఉన్నా నాకు 05/01/2026లోగా తెలియచేయవలసిందిగా కోరుతున్నాం.

జంగం వెంకటేశ్వరరావు, అడ్వకేట్,
తణుకు కోర్టు, సెల్: 9849559601

IN THE COURT OF HON'BLE Ist ADDL JUNIOR CIVIL JUDGE:KAKINADA
O.S.No.1163/2024

Between:-
State Bank of India Retail Assets, Small & Medium Enterprises Centre, Kakinada Represented by its Manager ...Plaintiff
And
Gloss Blush Beauty Parlor rep by its Proprietor, Mamidisetti Rehana ...Defendant

To.
Gloss Blush Beauty Parlour rep by its Proprietrix Mamidisetti Rehana, D/o. Shaik Rabbani, aged 37 yrs, Busines, D.No.3-237/1, Shop No.11,Patimeeda Road, Beside Gudala Vari Santram, Cheediga, Kakinada Rural Mandal, Kakinada District. ...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.09-01-2026 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥10.30ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చు కోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.Lakshmaji Rao(Venu)
Advocate, Kakinada
Cell.9866211196

In The Court of the IV Addl Junior Civil Judge Rajahmundry
E.P.No.12/2025 in E.P.No.38/2016 in O.S.No.1793/2004

Between:-
Vankayalapati Gangadharam ...Petitioner/D.H.R
And
Kandukuri Sudhakara Rao S/o. Devasahayam, aged 53 years, C/o.Regional Ficaria Training & Research Centre, NICD Weavers Coloney,Rajamahendravara. ...Respondent/JDR

పై నంబరు గ్రంధంలో పైపిటిషన్ పరిహారం నిమిత్తం పై కోర్టువారు అనేక పర్యాయములు దావా సమన్లు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు అమలు జరుపుటకు ది.29-01-2026 తేదిన ఉదయం 10.30ని॥లకు స్వయంగా హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైన ఉంటే దాఖలు చేయగలరు. లేనియెడల మీ తరుపున శ్రీ కోర్టువారు పరోక్షముగా ఉత్తర్వులు చేయగలరు.

వాయిదా తేది 29-01-2026
S.V.S.Krishna Prasad
N.S.Ganesh,
Advocates
Rajamahendravaram
Cell.9848067468.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE:RAJAMAHENDRAVARAM
A.S.NO.58/2022

Between:-
Guthula Srikanth ...Appellant
And
Kodi Vijaya Bhaskar (died)And another ...Respondents

Respondent No.2
Kodi Varalakshmi W/o late Kodi Vijaya Bhaskar Hindu, agaed 38 years, House-wife, H/o Pilli Jagadeesh, D.No.3-321-8/1, Shiridi Nagar, Saibaba Temple, Palangi village, Undrajavaram Mandal, W.G.dt.,

Whereas the appellant preferred an appeal against the decree and judgement in O.S.No.126 of 2016 on the file of 1st Addl. Senior Civil Judge, Rajahmundry dt.28-06-2022 against the respondents for cancellation of the possessory sale agreement cum GPA dt.14-102015 and other reliefs. In spite of taking notices several times you are evading to receive the same. The matter is posted to 21-01-2026 for your appearance. If you fall to appear on 21-01-2026 before the court the Hon'ble Court will set you exparte.

S.Kumar
Advocate
Rajahmundry

ప్రకటన

నా క్లయింటు కాకినాడ జిల్లా, పిఠాపురం, బి.ప్రత్తిపాడు గ్రామం కాపురస్తులు కీర్తి కొండలరావు గారి కుమారుడు కీర్తి అప్పారావు గారి నాకు ఇచ్చిన సంజాయిషిపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా యీ దిగువ షెడ్యూలు దాఖల ఆస్థి ఒరిజినల్ గా పోతుల వీర్రాజు గారి పూర్వార్జితం ఆస్థికాగా వారు ధర్మిళా సెటిల్మెంటు పెయిర్ అడంగల్లో వారి పేర్న నమోదు కాబడి ధర్మిళా వారు చనిపోగా వారి ముఖ్య వారసులు పోతుల వెంకటస్వామి గార్కిని మరియు వారి సోదరుడుక్కు ధఖలు పడి ధర్మిళా వాళ్ళు 35సం॥ క్రితమే వ్రాసుకున్న వాటాల జాబితా ప్రకారం పోతుల వెంకటస్వామి గార్కి యీ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తి ధఖలు పడి ధర్మిళా వారు వారి కుమారుడైన పోతుల సత్యనారాయణ గార్కి దానపట్టా దస్తావేజు నెం. 1947/2009 పిఠాపురం SRO లో రిజిష్టరు కాబడి ఆస్థిని రెవిన్యూ పుస్తకాలలో పట్టానెం. 667గాD-320994 గా వారి పేరు నమోదు కాబడి పాస్ పుస్తకాలను పొందియున్నారు. ధర్మిళా సత్యనారాయణ గారు మరియు వారి కుమారుడు శివరావు యిరువురు కలసి కీర్తి అప్పారావు గార్కి దస్తావేజు నెం.2967/2009 తేది 1-8-2009 రుగా క్రియపరచినారు. సదరు రీత్యా దఖలు పడిన ఆస్థిని వారు RDO కాకినాడ వారి వద్ద Conversion చేసి పర్మిషన్ పొందియున్నారు. సదరు క్రియ దస్తావేజులు రిజిష్టర్ కాలమందు వారి యొక్క సదరు Vendor గారి తాత, పోతుల వీర్రాజు గారి Death మరియు FMC సర్టిఫికెట్లును మా పార్టీకీ యిచ్చియుండలేదు. కావున సదరు ఆస్థిపై ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు బ్యాంకు నుండి లోను తెచ్చుటకు మరియు తనఖాలు, కోర్టు తగాదాలు వున్నయెడల మాకు లిఖిత పూర్వకంగా యీ రోజు లగాయితు 7 రోజులు గడువు వ్యవదిలోగా తెలియపర్చవలెను. లేని యెడల సదరు ఆస్థి నిర్వివాద నిష్పిచి ఆస్థిగా భావించబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు:- కాకినాడ జిల్లా పిఠాపురం మండలం, పిఠాపురం సబ్‌రిజిష్టర్‌లో చేరిన బి.ప్రత్తిపాడు గ్రామపంచాయితీలో బోగాపురం గ్రామం తాలూకు సర్వేనెం. 86 దాఖల యి.0-20ట్లు భూమికి హద్దులు. తూర్పు: యీ రోజున రామిరెడ్డి నాగలక్ష్మి గార్కి పి.సత్యనారాయణ గారు విక్రయించిన భూమి. పడమర: యీ నెంబరులో మా తాలూకు మిగిలిన భూమి. దక్షిణం: వూటా వెంకటేశ్వరరావు గారి భూమి ఉత్తరం: వూటా రామకృష్ణ గారి భూమి.

వేగుళ్ళ వెంకటరమణ మూర్తి, అడ్వకేట్,
గాంధీనగర్,కాకినాడ
కాకినాడ, 3-1-2026, సెల్.9866033899

దస్తావేజులు పోయినవి

పూసరపు వెంకటేశ్వరరావు తండ్రి వీర్రాజు డోర్‌నెం.2-11-6/4, శాంతినగర్ ఆపోజిట్ సిద్దార్ద పిల్లల హాస్పటల్,పాటిమీద, నిడదవోలు పట్టణ వాస్తువ్యులు తూర్పుగోదావరి జిల్లా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా స్థలమునకు సంబంధిచిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు నెం.2424/1991లు గల ది.15-08-2025 తేదీన ఉదయం 11.00గం॥లకు భీమడోలు సెంటర్ నందు టి త్రాగుటకు కారు ఆపినాము. ఆసమయములో అచ్చట ఒరిజినల్ లింకు డాక్యుమెంటు వున్న కవరు పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కావునా ఎవరికైన దొరికిన యెడల ఈ దిగువ అడ్రస్‌నకు తెలియజేయవలసినదిగా కోరుచున్నామయు.

పూసరపు వెంకటేశ్వరరావు
తండ్రి వీర్రాజు డోర్‌నెం.2-11-6/4,
శాంతినగర్ ఆపోజిట్ సిద్దార్ద పిల్లల హాస్పటల్,
పాటిమీద, నిడదవోలు.
సెల్.9397112345,9849714575

డాక్యుమెంట్స్ పడిపోయినవి

నర్రా వెంకటజ్యోత్స్న W/o. వెంకటేశ్వరరావు అను నేను చాగల్లు లోని మా బందువులు ఇంటికి వచ్చినప్పుడు మా అమ్మగారి పేరు మీద ఉన్న ఇంటి డాక్యుమెంట్స్ నెంబరు 779/1996 తీసుకొని వచ్చియున్నాను. ఆడాక్యుమెంట్స్ బందువులుకు చూపించి తిరిగి నేను హైదరాబాదు మా ఇంటికి వెళ్ళు ప్రయత్నంలో చాగల్లులో బస్సు ఎక్కుచుండగా నాయొక్క హ్యాండ్ బ్యాగ్ జారి పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు ఫోన్ నెంబరుకు తెలియచేయగలరు.

నర్రా వెంకట జ్యోత్స్న
W/o. వెంకటేశ్వరరావు
ప్లాట్‌నెం.135, హౌస్.నెం.2-23-74/1
HMT Sathavahana Nagar
KPHB Colany, Hyderabad
Cell.9010538599

దస్తావేజులు పోయినవి

పిఠాపురం పట్టణం, మారెమ్మతల్లిగుడి వీధికి చెందిన కరణం రాజేష్ తండ్రి: రాము గారికి పిఠాపురం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రేషన్ అయిన దస్తావేజు నెం.3872/1992చెందియున్నది. సదరు దస్తావేజులను ది.23-12-2025వ తేదీన పిఠాపురంలో మా ఇంటి నుండి కోటగుమ్మం సెంటర్‌కు వెళుతుండగా మార్గ మధ్యంలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

కరణం రాజేష్
తండ్రి: రాము, మారెమ్మ గుడి వీధి, పిఠాపురం
కాకినాడ జిల్లా, సెల్: 7993634377

ప్రకటన

మహా రాజ శ్రీ గౌరవ నియులైన జూనియర్ సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్)ప్రత్తిపాడు
I.A.No.1059/2023 in O.S.No.303/2023

Between:-
బొట్టా నాగేశ్వరరావు ... ప్లైంటిఫ్
మరియు
పేపకాయల శ్రీనివాసరావు ....రెస్పోండెంట్

ప్లైంటిఫ్ అయిన బొట్టా నాగేశ్వరరావు S/o సత్తిబాబు, వయస్సు 39 సం॥లు, వ్యవసాయం, పేరవరం గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.రెస్పోండెంట్ అయిన పేపకాయల శ్రీనివాసరావు S/o గంగరాజు, వయస్సు 53 సం॥లు, వ్యవసాయం, డోర్ నెం. 2-2-193/2, షిరిడినగర్, ఏలేశ్వరం గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. అను వారి పై O.S కేసు నెం.303 /2023 గా గౌరవనియులైన జూనియర్ సివిల్ జడ్జ కోర్ట్ ప్రత్తిపాడు లో కేసు ధాఖలు చేసి ఉన్నారు. పై నెంబర్ కేసు లో కోర్టు వారి నుండి రెస్పోండెంట్ కి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపిన తీసుకోకుండా కాలయాపన చేస్తునారు. రెస్పోండెంట్ హాజరు నిమిత్తం గౌరనియ కోర్టు వారు కేసు వాయిదా 08-01-2026వ తేదినా వేసి ఉన్నారు. ది.08-01-2026వ తేదినా రెస్పోండెంట్ స్వయంగా కానీ, ప్లీడరు గారు ద్వారా కానీ కోర్ట్ కి హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలసిందిగా ఆ విదంగా హాజరు కాకుండా ఆక్షేపణలు తెలియచేయని యెడల రెస్పోండెంట్ పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్ట్ వారి ఆర్డర్ పై ఈ ప్రకటన ద్వారా తెలియచేయదమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డర్‌పై)
N.V.V.S.S.N.L.Devi
Advocate, Yeleswaram,
Cell.9989359545